కర్నూలు | నంద్యాల
వార్త
28 డిసెంబర్ 2025 ఆదివారం పేజీలు 4

# ఒకరోజు ముందే.. పెన్షన్ ల పంపిణీ

: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు డిసెంబర్ 31న పంపిణీ
: వంద శాతం లబ్ధిదారులకు అదే రోజున పంపిణీ
: ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ అందించాలి

**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1, 2026న పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను డిసెంబర్ 31, 2025వ తేదీననే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, పెన్షన్ పంపిణీ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిసెంబర్ 30వ తేదీన పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసి సేఫ్ కస్టడీలో ఉంచుకుని, డిసెంబర్ 31న ఉదయం 6.30 గంటల నుంచే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 31న వంద శాతం పెన్షన్లు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అనుగుణంగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పెన్షన్ లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ అందించాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద అందించలేని పరిస్థితుల్లో కారణాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. పెన్షన్ పంపిణీ సమయంలో లబ్ధిదారులతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అవినీతిపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31న పెన్షన్ అందుకోలేని లబ్ధిదారులకు జనవరి 2వ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని కూడా అధికారులకు ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణా రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఒక వైపు జిల్లాలు మరోవైపు.. మండలాలు..?

: ఐ టెన్షన్ లో ఆదోని.
: ప్రజా ప్రతినిధులు మండలాల కోసం..!
: జిల్లా సాధన కోసం జేపీసీ.
: పెద్ద హరివనం మండలం వద్దు ఆదోని ముద్దు అంటూ 16 గ్రామాల ప్రజలు.
: రెండు మండలాలుగా విభజించాలని సిపిఎం వాదన




**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో మూడు కొత్త జిల్లాలను ప్రకటించడంతో ఆదోనిని జిల్లా చేయాలని ఆదోని పుర ప్రజలు ఆదోని జిల్లా సాధన కోసం జిల్లా సాధన జేపీసీ ఒకవైపు నిరాహార దీక్షలు దాదాపు 40 రోజులుగా కొనసాగుతున్నాయి. మరోవైపు బందు.. పలు ఉద్యమాల బాట పట్టారు దీనికి తోడు ప్రజా సంఘాలు ప్రజా ప్రతినిధులు నాలుగు మండలాల నుంచి ప్రతిపక్ష వైసిపి మాజీ ఎమ్మెల్యేలు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పలు వైసిపి నాయకుల రోజురోజుకు మద్దతు పెరుగుతుంది.**

**ఆదోని డిసెంబర్ 27 ప్రభాతవార్త :**
శనివారం జిల్లా సాధన కోసం బీమాస్ కూడలి నందు నిర్వహిస్తున్న దీక్ష శివరం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. :పెద్ద హరివాణం వద్దు... ఆదోని ముద్దు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం పెద్ద హరివనం గ్రామంతో పాటు 16 గ్రామాలను కలిపి పెద్ద హరివనం గ్రామాన్ని మండలంగా ప్రకటించిన సంగతి పాఠకులు విధితమే అయితే 16 గ్రామాల ప్రజలు పెద్ద హరివనం వద్దు ఆదోని ముద్దు అంటూ డానాపురం. బసాపురం. చిన్న హరివణం. గనేకల్ 16 గ్రామాల నుంచి గ్రామస్తులు సర్పంచులు పెద్ద హరివాణం మండలం వద్దని శ్రీనివాస్ అంబేద్కర్ ముందు నిరాహార దీక్ష చేస్తున్నారు దీనికి తోడు విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతున్నారు. :రెండు మండలాలు చేసి అందరిక న్యాయం చేయండి. ఆదోనిని రెండు మండలాలుగా విభజించి ప్రజా మనోభావాలు దెబ్బతినిపోకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం చూడాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్ వాదన. ఆదోని పట్టణంలో ఒకవైపు జిల్లా మరోవైపు మండలాలు కోసం రోడ్డెక్కిన ప్రజా సంఘాల నాయకులు జేపీసీ నాయకులు దీంతో ఆదోనిలో వాతావరణం హై టెన్షన్ గా ఏర్పడింది. శనివారం రోజున జిల్లా కోసం వంటావార్పు. పెద్దహరణం మండల వద్దంటూ శ్రీనివాస్ భవన్ కూడలి నందు భారీ ధర్నా నిర్వహించిన విద్యార్థి...

• వివరాలు 2లో

## శ్రీశైలం నియోజకవర్గంలో..
# బిజెపి పార్టీలో..వర్గపోరు..!?

: నందికొట్కూర్ నియోజకవర్గ బిజెపి చోటా నాయకులు ఆత్మకూరులో హల్ చల్
: బిజెపి పార్టీలో.. క్రమశిక్షణ లేని రాజకీయాలు
: రోజుకు ఒక నాయకుడు తెరమీది కి
: కలిసికట్టుగా పార్టీ కోసం పని చేసే నాయకత్వాలు కనుచూపుమేర కనిపించడం లేదు.
: కూటమిలో బిజెపి పార్టీలో అంతర్గత రాజకీయాలపై ప్రత్యేక కథనం




**దేశంలోనే బిజెపి పార్టీ ఏకధాటిగా సంచలనం.. సృష్టించి బిజెపి పార్టీ ముందు ఏ పార్టీ నిలిచిన కనుమరుగైన సంఘటన అందరికీ తెలిసిందే అయితే ఈ పార్టీ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఓటు బ్యాంకు క్యాడర్ కాపాడుకుంటూ క్రమశిక్షణతో పార్టీలో విలువలతో కూడిన రాజకీయాన్ని చేయాలనే లక్ష్యసాధన తోనే ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి మూడు పార్టీలు కలిసి కూటమి రాజకీయం కొనసాగిస్తున్నారు.. రాష్ట్రంలో బిజెపి పార్టీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పార్టీ కమిటీలను సమన్వయంగా పంచుకోవడం అందరికీ తెలిసిందే.. అయితే..**

**ఆత్మకూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
శ్రీశైలం నియోజకవర్గం లో బిజెపి పార్టీలో ఎన్నో సంవత్సరాల నుండి కీలకంగా రాజకీయాలు చేస్తున్న సీనియర్ మైనార్టీ మహిళల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అభివృద్ధి పై నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తారు బిజెపి పార్టీలో ఇటీవల కాలంలో రాష్ట్ర రాజకీయాలనుండి అత్యధిక క్రియాశీలకంగా బిజెపి పార్టీ పదవీ బాధ్యతలు చేపట్టినా ఓ నాయకుడు పార్టీలో నేనే.. రాజు.. నేనే మంత్రి..అనే చందంగా మారింది. బిజెపి పార్టీలో రాజకీయ చక్రం తిప్పుతూ రెండు వర్గాల మధ్య బిజెపి పార్టీ లో వర్గ పోరు సృష్టిస్తూ . శ్రీశైలం నియోజకవర్గం లో ఎన్నో సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా రాజకీయాల్లో మైనార్టీ మహిళా నాయకురాలు క్రియాశీలకంగా రాజకీయ చక్రం తిప్పుతున్నట్లు అందరికీ తెలిసిందే. ఈ మైనార్టీ మహిళ రాజకీయంలో బిజెపి పార్టీ కీలకంగా రాజకీయం చేస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాకు చెందిన ఓ నాయకుడు ఇదివరకే శ్రీశైలం నియోజకవర్గం బిజెపి పార్టీ పై ప్రత్యేక ఫోకస్ పెట్టి ఇక్కడ ఉన్న ఓటు బ్యాంకు ను చీలికలు చేస్తూ నందికొట్కూరు నియోజక వర్గానికి చెందిన చోటా నాయకులకు శ్రీశైలం నియోజకవర్గం లో పార్టీ పగ్గాలు అప్పుజెప్పే విధంగా ఆ నాయకుడు తీరుపై మైనార్టీ బిజెపి నాయకులు ఆగ్రహం...

• వివరాలు 2లో

# హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయెద్దు..!

: కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్
: ద్విచక్రవాహన ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు .

**కర్నూలు డిసెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**
2026 నూతన సంవత్సరం రానుండడంతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ తో కలిసి కర్నూలు డిఎస్పీ కార్యాలయంలో కర్నూలు నగరంలోని పెట్రోల్ పంప్ స్టేషన్ యజమానులతో సమావేశం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి పెట్రోల్ పోయొద్దని పెట్రోల్ బంకు నిర్వహకులకు ఆదేశాలు జారీ చేశారు. 2025 డిసెంబర్ 30 నుండి ద్విచక్రవాహనాలు నడిపే వ్యక్తులకు ఖిహెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదని , కర్నూలు పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని దీనిని ఖచ్చితంగా పాటించాలన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులలో నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో 45 మరణాలు బైకుల నిర్లక్ష్యంతో జరుగుతుండగా, హెల్మెట్ వాడితే 40 ప్రాణాలు నిలుస్తాయని తప్పనిసరిగా ధరించాలని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు.



# నియోజకవర్గాన్ని.. అభివృద్ధి బాటలో నిలుపుతా

: ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్ రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :**
డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శనివారం డోన్ పట్టణము మరియు మండలంలోని గుండాల గ్రామంలో మరియు ప్యాపిలి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు అందులో భాగంగా డోన్ మండలంలోని గుండాల గ్రామంలో రూ.1 కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న పంప్ హౌస్ మరియు చెక్ డ్యామ్ నుండి కొత్త బురుజు, చిన్న పుద్దిళ్ళ గ్రామాలకు పైప్‌లైన్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని అందించేందుకు చేపట్టిన పనుల భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది తెలిపారు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు సమస్యలు తొలగిపోతాయని వ్యవసాయ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు చెక్ డ్యాం ద్వారా వ్యవసాయ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు డోన్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏ విధంగా తే హామీ ఇచ్చిందో వాటిని పూర్తి చేస్తామని తెలిపారు ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు నాయకులు మోసపోవద్దని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నా రు స వినియోగించి గ్రామాలకు సరఫరా చేయడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వడ్డే తులసి కుమార్ పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వుల జారి..

: ఇప్పటివరకు ముగ్గురు జిల్లా బహిష్కరణ..

2లో





: కర్నూలు జిల్లా కలెక్టర్ ఎస్పీ

**కర్నూలు డిసెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**
కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్లో నివాసముండే (వడ్డే రామాంజనేయులు పెద్ద కుమారుడైన) వడ్డే తులసి కుమార్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అలవాటు పడిన ఇతని పై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ సిరి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వడ్డే తులసి కుమార్ పై రౌడీషీట్ నెంబర్ 389 ఉంది. ఈయన 5 క్రిమినల్ కేసులలో నిందితుడుగా ఉన్నాడు. అందులో హత్యలు, దోపిడీలు, ఎస్సీ ఎస్టీ వర్గాల మీద దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం కేసులు , ఇలా పలు రకాల కేసులు ఈయన పై నమోదయి ఉన్నాయి. పై తెలిపిన కేసుల్లో పలు మార్లు రిమాండ్ కు వెళ్లి ఖైదు చేయబడినప్పటికీ కూడా ఆయన ప్రవర్తనలో ఎటువంటిమార్పు రాకపోగా, తదుపరి రకరకాల కేసులలో పాల్గొంటున్నాడని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ యొక్క ప్రతిపాదనల మేరకు ఇతని యొక్క క్రిమినల్ రికార్డు లను

# మండలం విభజన్న 16 గ్రామాల.. గుండె ఘోష..!

: ఆదోని మండలం నుంచి దూరం చేయొద్దు..!
: ఆమరణ నిరాహార దీక్ష ప్రాణత్యాగానికైనా వెనకాడను : గోనెహాల్ గోపాలరెడ్డి

**ఆదోని క్రైమ్ డిసెంబర్ 27, ప్రభాతవార్త :**
ఆదోని మండల పరిధిలోని 16 గ్రామాలను ప్రతిపాదిత పెద్ద హరివనం మండలంలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం స్థానిక ప్రజలు భారీ ఎత్తున పోరుబాట పట్టారు. ఆదోని రోడ్లపై తరలివచ్చిన ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను గళమెత్తారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ భవన్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోపాల్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టారు. తమ 16 గ్రామాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదోని మండలంలోనే కొనసాగించాలని ఈ సందర్భంగా గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ గ్రామాలు వేరే మండలంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు పడ్డామని, ఆ చేదు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు మళ్లీ తమను కొత్త మండలంలో కలపవద్దని కోరారు. కేవలం ఎవరో ఒక నాయకుడి స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామాలను విభజించడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలు ఆదోని మండలంలోనే ఉండాలని, మమ్మల్ని విడదీయడం అంటే ప్రజల బతుకులతో ఆడుకోవడమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం మరియు రాజకీయ నాయకులు ప్రజల భావోద్వేగాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, వెంటనే తమకు స్పష్టమైన భరోసా ఇవ్వాలని గోపాల్ రెడ్డి హెచ్చరించారు. ఒకవేళ ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, ఈ 16 గ్రామాలను ఆదోని మండలంలోనే కొనసాగిస్తామని ప్రకటించకపోతే, రహదారులపైనే వంటావార్పు కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేసేందుకు కూడా వెనకాడబోమని తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. 16 గ్రామాల ప్రజల ఆవేశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.






# విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారం

: అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**ప్యాపిలి డిసెంబర్ 26 ప్రభాతవార్త:**
విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.58 లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదుల నిర్మాణానికి చేపట్టిన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అదనపు గదుల నిర్మాణంతో విద్యార్థినులకు మెరుగైన వసతులు లభిస్తాయని అన్నారు.పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతమైన భోజనంతో పాటు పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అదే విధంగా నల్ల మేకలపల్లి గ్రామంలో సచివాలయంకు భూమి పూజను నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖాజాపీరా, శ్రీనివాసులు, బత్తుల రమేష్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మెట్టుపల్లి సుదర్శన్, గొల్ల రామ్మోహన్, పట్టణ అధ్యక్షులు కొంగనపల్లి మధు, ఎస్ కే వలీ, ప్రిన్సిపాల్ మధు,దస్తగిరి, హుసేనాపురం గుండాల చంద్రశేఖర్, టిడిపి టౌన్ సెక్రెటరీ పుల్లయ్య, అధికారులు, టిడిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బిసి నియోజక వర్గంలో.. సుడిగాలి పర్యటన

**నంద్యాల, డిశంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి శనివారము తన సొంత నియోజక వర్గ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. నూతనంగా నిర్మిస్తున్న శ్రీకోట్నాల లక్ష్మివేంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. అక్కడ వేద పండితులు అయనను అశీర్వదించారు. వూకుండా ఏకాదిశి పర్వదినమును పురస్కరించుని దేవాలయానిక బారీ ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశము ఉన్న నేపద్యములో జరుగుతున్న ఏర్పాట్లు భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైనులో దర్శణ ఏర్పాట్లు పోలీసు భద్రత బారిగేడ్లు ఏర్పాటు వంటి అంశాలపై స్థానికులతో చర్చించారు. అనంతరము బనగానపల్లెఓ ఉన్న డంప్ యాడు పరిశీలించారు చెత్తను డంప్ చేసే విదానము డంప్ యార్డు నిర్వహణ వంటి అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరము బైపాస్ రోడ్డు పనులను స్వయంగా పర్యవేక్షించి నిర్మాణ పనులు జరుగుతున్న తీరుతెన్నులను నిశితముగా పరిశీలించారు.





# బూత్ లెవెల్ ఏజెంట్లను.. నియమించాలి

: ఓటర్ల జాబితా సవరణకు బీఎల్ఓలతో కలిసి పనిచేయాలి
: జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి సూచనలు

**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**
ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు రాజకీయ పార్టీలు వెంటనే బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా మార్పులు, చేర్పుల ప్రక్రియలో బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, ఓటర్ల జాబితా లోపాలు లేకుండా తయారు చేయడంలో బీఎల్ఓలతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అస్పష్టమైన ఫోటోలు, అనవసరమైన నమోదులు తొలగించేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓలకు సహకరించాలని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో 14వ స్థానంలో ఉందని, ప్రస్తుతం 47.90 శాతం పూర్తి కాగా, జనవరి చివరి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 85 శాతం మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరిగా పనిచేయని ఇద్దరు బీఎల్ఓలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించిన కలెక్టర్, విధుల నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బీఎల్ఓల జాబితాను రాజకీయ పార్టీలకు అందించాలని, అలాగే పార్టీల నుంచి బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలను సేకరించి బీఎల్ఓలకు అందజేయాలని డిఆర్ఓకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గట్టు అన్వేష్, జనసేన పార్టీ తరఫున తల్లా మంజునాథ్ (డైరెక్టర్, వాల్మీకి కార్పొరేషన్), బీజేపీ పార్టీ ప్రతినిధి పి.టి. సాయి ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బజారన్న, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.



# కారు ఆటో డీ.. ఇద్దరు మృతి..!

ముగ్గురికి గాయాలు



**ప్యాపిలి డిసెంబర్ 26 ప్రభాతవార్త:**
క్రిస్మస్ పండగ కోసం ప్యాపిలికీ వచ్చి పండగ చేసుకుని తిరిగి సొంత ఊరికి ఆటోలో వెళ్ళుతుండగా పోతుదొడ్డి గ్రామం వద్ద శనివారం వెనక వస్తున్న బెంగళూరుకు వెళుతున్న కెఏ 35ఎం 9700 నెంబర్ గల కారు కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ముగ్గురు వ్యక్తులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన అనంతపురం జిల్లా మిడుతూరుకు చెందిన రాజేష్(32), నవీన్(28) అనే వ్యక్తులు గుత్తి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళుతుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన రాజేష్ భార్య కళావతి, కూతురు వర్షిణి, నవీన్ భార్య స్వీటీ స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగార్జున తెలిపారు.



# సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

**– సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాద్యత మనందరిపై ఉంది – జాతీయ హిందూ ధార్మిక ప్రచారకర్త హారిక మంజునాథ్**



**హొళగుంద, డిసెంబరు 27, ప్రభాతవార్త;** సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని జాతీయ హిందూ ధార్మిక ప్రచారకర్త హారిక మంజునాథ్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వేలాదిగా పాల్గొన్న హిందువుల సభను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్క హిందువుపై ఉందన్నారు. నేడు భారతదేశంలో సాంప్రదాయం, సంస్కృతి కనుమరుగయ్యే పరిస్థితులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కావునా ప్రతి హిందువు చైతన్య వంతులై సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి సిద్ధం కావడమేగాక, ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. నేడు భారతదేశంలో ఎన్నో సనాతన ధర్మ కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిలో పాల్గొని







భారతదేశ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హొళగుంద యువకులు గత వారం రోజులుగా అహర్నిశలు కృషి చేస్తూ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రసంగకర్త భానుచందర్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వేలాదిగా పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో నిర్వహించిన బాలికల మద్రాస ఫౌండేషన్ కార్యక్రమానికి గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు హాజరయ్యారు. కాలనీ ప్రజలు రాస్తా దారి సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వారు తక్షణమే స్పందించి మున్సిపల్ కమిషనర్ గారికి సూచనలు ఇవ్వడంతో దారి సమస్యను వెంటనే క్లియర్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారి తక్షణ స్పందనకు ఆనందం వ్యక్తం చేస్తూ కాలనీ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ మద్రాస ఫౌండేషన్ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో నిర్వహించిన బాలికల మద్రాస ఫౌండేషన్ కార్యక్రమానికి గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు రాస్తా దారి సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వారు తక్షణమే స్పందించి మున్సిపల్ కమిషనర్ గారికి సూచనలు ఇవ్వడంతో దారి సమస్యను వెంటనే క్లియర్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారి తక్షణ స్పందనకు ఆనందం వ్యక్తం చేస్తూ కాలనీ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పూజలందుకున్న గుట్టకొండ, దుర్వి లక్ష్మీనరసింహాస్వాములు



**రుద్రవరం, డిసెంబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరం అటవీ తీర ప్రాంతంలో వెలసిన శ్రీగుట్టకొండ, దుర్వి లక్ష్మీనరసింహాస్వాములు శనివారం భక్తులచే ఘనంగా పూజలందుకున్నారు. అలాగే ఈనెల 30న నిర్వహించే వైకుంఠ ఏకాదశికి ముందస్తుగా ఆలయాలను ముస్తాబు చేయబడ్డారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పతకాలతో తిరిగి రండి..

**కర్నూలు విద్య, డిసెంబరు 27, ప్రభాతవార్త:** క్రీడాకారులు నిరంతరం అప్రమత్తతతో ఉండి పతకాలతో తిరిగి రావాలని క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. శనివారం క్లస్టర్ యూనివర్సిటీ ఫుట్బాల్ మహిళా క్రీడాకారిణిలకు కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫుట్బాల్ క్రీడ అంటే ప్రపంచ ఖ్యాతి పొందిన క్రీడ అని ఈ ఆటలో మెలకువలు తెలుసుకుంటే అద్భుతంగా రాణించవచ్చన్నారు. క్రీడాకారులు నిపుణులు ఆడిన ఫిఫా వరల్డ్ కప్ ఆటను నిశితంగా పరిశీలిస్తే ఆ క్రీడలో ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం పెద్ద కష్టం కాదన్నారు. రిజిస్ట్రార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ ఫుట్బాల్ క్రీడాకారులైన రోనాల్డ్, లియోనెల్ మెస్సిలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో అద్భుతంగా రాణించిన వారు ఉన్నతంగా స్థిరపడ్డారని తెలిపారు. ఫుట్బాల్ ఆటలో బంతిని నియంత్రించడం టీం వర్క్ చాల ముఖ్యమైన అంశాలను క్రీడాకారులకు సూచించారు. ఈటీమ్‌లో క్లస్టర్‌యూనివర్సిటీ సిల్వర్ జూబ్లి కళాశాల నుండి 6, జి డి సి ఫర్ మెన్ 8 మంది, కెవిఆర్ కళాశాల నుండి ఇద్దరు చొప్పున మొత్తం 16 మంది క్రీడాకారులుంటారన్నారు. టీం కెప్టెన్‌గా ఎం రేణుక, మేనేజర్‌గా ఎ అంజలి, కోచ్‌గా బ్రహ్మకుమార్ మహిళల టీమ్ జట్టుతో వెళ్తారని వై శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రధాన లక్ష్యం



**ఆదోనిలీగల్, డిసెంబరు 27, ప్రభాతవార్త;** ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే మున్సిపల్ అధికారుల ప్రధాన లక్ష్యమని మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీలో కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది చంద్ర వాటర్ టెస్టింగ్ నిర్వహించారు. చేపట్టిన క్లోరింగ్ టెస్టింగ్ లో 0.7 పీపీఎం ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. కాలనీవాసులకు శుద్ధమైన, సురక్షిత మైన తాగునీరు అందించేలా మున్సిపల్‌శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.

## విద్యుత్‌ను ఆదా చేయండి.. వృథా చేయకండి



**ఆదోనిలీగల్, డిసెంబరు 27, ప్రభాతవార్త;** వినియోగదారులు విద్యుత్‌ను ఆదా చేయాలని, వృథా చేయరాదని ఆదోని విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.పురుషోత్తం సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం సెలవు రోజైనా విద్యుత్ కార్యాలయాలు తెరిచి ఉంచుతాయని, సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. అందుకే ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కార్యాలయంలో బిల్లులు చెల్లించి విద్యుత్ సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆయన వినియోగదారులను కోరారు. ప్రజలు అనవసరంగా విద్యుత్‌ను వాడరాదన్నారు. పొదుపుగా విద్యుత్‌ను వాడాలని సూచించారు.

## అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..



**వెల్దుర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** అరుహ్లైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ,డిహెచ్‌పిఎస్ నాయకులు క్రిష్ణ, పుల్లయ్య, శివ అన్నారు. వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం సిపిఐ,డిహెచ్‌పిఎస్‌ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అరుహ్లైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డప్పు కళాకారులకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు.కళాకారులకు ఫించన్ మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం తప్పదన్నారు. తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వారు వినతి పత్రం ఇచ్చారు. సిపిఐ మండల నాయకులు వెంకటేశ్వర్లు, రాముడు, ఆంజనేయులు, మహిళలు రమణమ్మ, లక్ష్మీదేవి, భూదేవి మహాలక్ష్మీ, సూదేపల్లి గ్రామ నాయకులు పెద్దయ్య, మాధవరావు, బి.తిమ్మయ్య, యం.తిమ్మయ్య పాల్గొన్నారు.

## ఒక వైపు జిల్లాలు మరోవైపు.. మండలాలు..?

**(మొదటి పేజీ తరువాయి ) :** సంఘాలు రెండు మండలాలుగా విభజించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు. దీంతో ఆదోని పట్టణంలో హై టెన్షన్ వాతావరణం కనిపించింది. : నాల్గు మండలాలు చేసేంతవరకు పోరాడుతా ఎమ్మెల్యే పార్థసారథి. ఆదోని నియోజకవర్గం నాలుగు మండలాలుగా విభజించాలని ఆదోని నియోజకవర్గం ఎమ్మెల్యే పార్థసారథి స్వయంగా అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించారు. ఆదోని నాలుగు మండలాలుగా విభజిస్తే ప్రజలకు పాలన అందించేందుకు అధికారుల ద్వారా ప్రజలకు సేవలు సులువుగా ఉంటుందని అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అన్నది ఎమ్మెల్యే వాదన. ఆదోనిలో ఒకవైపు మండలాలు మరోవైపు జిల్లా సాధన కోసం ఉద్యమాలు అర్థం కాని పరిస్థితిలో ఆదోని పుర ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఆదోని జిల్లాగా ఏర్పడితేనే ఆదోని అభివృద్ధి చెందుతుందన్న వాదన రాజకీయ విశ్లేషకులు వినపడుతుంది

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి



**మంత్రాలయం, డిసెంబరు 27, ప్రభాతవార్త;** 104 సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కొండయ్య, రామయ్య, వీరేష్ కోరారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిని శనివారం ఉద్యోగులు కలిసి సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ప్రజా సంజీవినిగా పేరు తెచ్చుకున్న 104 వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగులుగా పని చేస్తున్నారని తెలిపారు. అరబిందో కంపెనీ నుంచి రావాల్సిన బకాయిలు గ్రాడ్యుటీ డబ్బులు విషయంలో అన్యాయం జరిగిందని ప్రభుత్వం స్పందించి ఇప్పించాలని కోరారు. ఐదు సంవత్సరాలు పూర్తి అయినా ఆటోమేటిగ్‌గా డ్రైవర్‌కి స్లాబ్ అమలు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కనీస వేతనం రూ.18,500 పెంచాలని కోరారు. ప్రతి డివిజన్‌కు ఒక బఫర్ సిబ్బంది నియామకం చేపట్టాలని కోరారు. క్యాజువల్ లీవ్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి



**ఆదోనిలీగల్, డిసెంబరు 27, ప్రభాతవార్త;** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి పెద్దతుంబళం ఎస్ఐ విద్య సూచించారు. శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థినీలకు శక్తి యాప్‌పై, విదా ్యర్థులకు మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, డయల్ 112, 1098, 1930 హెల్ప్ లైన్ నంబర్ల ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. మాదక ద్రవ్యాలైన గంజాయి, గుట్కా, మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. శక్తి యాప్‌ను ఆపద సమయాల్లో విద్యార్థినీలు ఎలా ఉపయోగించుకోవాలని వివరించారు. విద్యార్థులు, పోలీసులు రాజేశ్వరి, నాగరాజు, హెచ్ఎం సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినీలు వ్యక్తి గత శుభ్రత తప్పనిసరిగా పాటించాలి



**పగిడ్యాల, డిశంబరు 27, ప్రభాతవార్త :** విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలనీ ఎంఈఓ సుభాన్ తెలిపారు. శనివారం స్థానిక కస్తూర్బాపాఠశాలను పరిశీలించారు. 10వతరగతి చదువుతున్న విద్యార్థినీల స్టడీ అవర్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటించేవిషయంతో ఉపాధ్యాయినీలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. విద్యార్థినీలకు చర్మవ్యాధులు గజ్జ,తామర, వంటి అంటువ్యాధులు సోకుతున్నాయనీ వాటికి కారణం వ్యక్తిగత పరిశుభ్రత లేవడమే అన్నారు. 2,3రోజులు ఒకే జత బట్టలు వేసుకోవడంవలన తీవ్రంగా అటువ్యాదులు వ్యాపిస్తున్నాయనీ స్థానిక వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారన్నారు. వైద్యాధికారి సూచలనలమేరకు 2రోజులు స్కూల్‌కు యూనిఫారం, 3వరోజు కలర్‌డ్రస్ వేసుకోవాలనీ సూచించారన్నారు. ఉతికిన బట్టలు ఎండలో ఆరబెట్టాలనీ అదే విధంగా విద్యార్థినీలు అరగంట ఎండలో వుండటంవల్ల డి విటమిన్ లభిస్తుందన్నారు. ఆరోగ్య విషయం లో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఏలాంటి అంటువ్యాధులు సోకవన్నారు. ఆరోగ్యం మహాభాగ్య మనీ ఆర్యోగంపట్ల శ్రద్ధతీసుకోవాలన్నారు. అదేశింగా 10వతరగతి విద్యార్థినీలు కష్టపడకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలనీ ఎంఈఓ సుభాన్ తెలిపారు. ప్రిన్సిపాల్ ఉష, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## కుర్ని సంఘం అభివృద్ధికి పాటుపడాలి



**వెల్దుర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** కుర్ని సంఘం అభివృద్ధికి కూటమి ప్రభుత్వ పెద్దలు పాటుపడాలని కుర్ని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఛాయా ఓంకారయ్య అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం ఆయన జిల్లా,మండల నాయకులతో కలిసి సమావేశం అయ్యారు.ఆర్థికంగా వెనుకబడిన కుర్నిసంఘం వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కుర్నిసంఘం క్యాలెండర్‌ను వారితో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర కోశాధి కారి కామార్ది హనుమంతప్ప, రాష్ట్ర సహాయకార్యదర్శి సిబి చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు గొట్ల ఓమేంద్రబాబు, మండల కుర్నిసంఘం సభ్యులు గొట్టశివ,గొట్ల యల్లయ్య,టైలర్‌సుంకన్న,గొట్ట చం ద్రశేఖర్ పాల్గొన్నారు.

## మల్లెపల్లిలో బాల్యరంభ సంరక్షణ కార్యక్రమం



**వెల్దుర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని మల్లెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసి ఈ దే(బాల్యరంభ సంరక్షణ దినోత్సవం,విద్యాదినం) కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లూక్‌తో పాటు సూపర్‌వైజర్ సరస్వతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిడిపిఓ లూక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం పిఎస్ఎల్ పిల్లలకిచ్చేఅన్ని వస్తువులు అమర్చి తల్లులకు 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఆడించే ఆటలను వివరించారు. అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



**వెల్దుర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** పదోతరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ టి.ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని బిసి బాలికల వసతిగృహాన్ని శనివారం సాయంత్రం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహా సంక్షేమ అధికారిణి గిరిజాదేవితో కలిసి ఆయన వంటగదిని, పరిసరాలను పరిశీలించారు. వసతిగృహంలో మౌలికవసతులపై అడిగి తెలుసుకున్నారు. వంద రోజుల ప్రణాళికపై చర్చించారు. వసతిగృహా వాతావరణం, విద్యారినీల క్రమశిక్షణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినీలకు ఇచ్చే ఆహారాన్ని ఆయన రుచి చూశారు.

## వడ్డే తులసి కుమార్ పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వుల జారి..

**(మొదటి పేజీ తరువాయి ) :** డా. ఏ. సిరి ఈ రోజున ఇతని మీద జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ…జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన ముగ్గురిపై (వడ్డే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్ వడ్డే తులసి కుమార్)జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఇప్పటినుండి ఎవరైనా రౌడీయిజంతో అరాచక శక్తులుగా మారి , ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగజేసే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై జిల్లా బహిష్కరణతో పాటు గా పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని, ప్రశాంతంగా, మంచిగా, బుద్ధిగా జీవించాలని జిల్లా ఎస్పీ కోరారు.ఇటువంటి చెడు నడత కలిగిన చాలామంది పేర్లు జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని, మంచి ప్రవర్తనతో జీవించాలని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

## తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**పత్తికొండ, డిసెంబరు 27, ప్రభాతవార్త:** సామాజిక తనిఖీ ప్రజా వేదికకు ప్రజలు కరువు అయ్యారు. తనిఖీ తూతూ మంత్రంగా అధికారులు జరిపించి మమ అనిపించారు, శనివారం పత్తికొండలో సాంఘీక తనిఖీ అధికారులు కూలీలు ఎక గ్గడ పనిచేశారని అడిగితే ఆ పరిశీల ప్రాంతాల్లోకి రావడంలేదని ఉపాధి సంభంధించిన అధికారులు మాండేజ్ పనులు చేసినట్లు చూపిస్తున్నారే తప్ప స్వయంగా గ్రామాల్లో కూలీలను అడిగితే ఆపని పలాన పని ఎక్కడ చేశారో తెలపాలని ప్రశ్నిస్తే చేయలేదని అర్థం అవుతుందన్నారు. ఫీల్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపివో అందరు కలిసి కుముక్కు అయితే చాలనీ సామాజిక తనిఖీ భాగంగా ఉన్న అధికారులకు ఏదో రకంగా చెప్పుకోవచ్చుని ప్రజలు కూలీలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారులు ఉండడం వలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు కూలీలు చర్చించుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తప్పుడు నివేదికలు ఇవ్వడం వల్లనే ఈ ఉపాధి పథకం పనిని గాలిలో కలిపేస్తున్నరనే విమర్శలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉపాధి జిల్లా అధికార యంత్రాంగం కూడా తూతూ మంత్రంగా ప్రతి మండలంలోని గ్రామాల్లో సామాజిక తనిఖీ ప్రజా వేదికలు జరిపి ప్రభుత్వ ధనానిన ధుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రజలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు,కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సామాజిక తనిఖీ పర్యవేక్షించడంలో ప్రభుత్వాలు విఫలం అయిందనే విమర్శలు వస్తున్నాయి.

## 18వ సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



**నందికొట్కూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త :** ఈ నెల 31 నుండి జనవరి 4వ వరకు విశాఖపట్టణంలో జరిగే 18వ సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం రెండవ రోజు ప్రచారజాత నందికొట్కూరు,మిడుతూరు, పగిడ్యాల గడివేముల మీదుగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతు కార్మికులను, ఉద్యోగులను,ప్రజలను చైతన్య పరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. విశాఖపట్టణంలో లక్షలాధి మంది కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు రామ్‌నాయక్, ఉస్మాన్, కృష్ణ, పాండు పాల్గొన్నారు.

## పాఠశాలను సంధర్శించిన జనసేన ఇంచార్జ్ వెంకప్ప



**ఆస్పరి, డిసెంబరు 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వెంకప్ప శనివారం సంధర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గదులు సరిగా లేవని, కాంపౌండ్ వాల్ అవసరం ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు. దీనిపై ఆయన స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని తెలిపారు. అనంతరం గ్రామంలో డియాలసిస్ పేషెంట్ మహానందికి చికిత్స నిమిత్తం రూ.10 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆస్పరి జనసేన పార్టీ మండల కన్వీనర్ అరవింద్‌కుమార్, ఏపి కురువ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, నాయకులు శ్రీనువాసులు, బద్రి, అంజి, గోవర్ధన్, రాజశేఖర్, రామకృష్ణ, బ్రహ్మ, వినోద్, జయరాం, అరవింద్, మంజునాథ్, దేవా పాల్గొన్నారు,.

## కోకో - కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణి



**వెలుగోడు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కబడ్డీ,కోకో క్రీడాకారులకు జిల్లా పరిషత్ పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శనివారం దాదాపు రూ.20 వేల విలువచేసే క్రీడా దుస్తులను పంపిణి చేశారు. సంఘం నాయకులు జయరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, సుల్తాన్ మొహిద్దీన్, శ్రీనువాసులు ప్రధానోపాధ్యాయులు మాలిక్ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. హెచ్.ఎం. మాట్లాడుతు పాఠశాల మౌలిక వసతులతో పాటు క్రీడాకారుల అభ్యున్నతి కోసం పూర్వపు విద్యార్థుల సంఘం వారు చేస్తున్న సేవలను కొనియాడారు. అదే విధంగా క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి జాతీయస్థాయికి ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు శంషుద్దీన్ మొల్ల అబ్దుల్‌రఫీ, మజహార్ ఆలిఖాన్, సుఫియాన్, శ్రీను, రిహాన్ పాల్గొన్నారు,.

## ఎమ్మెల్యే విరుపాక్షి ని పరామర్శించిన ఆస్పరి నాయకులు



**ఆస్పరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి హైదరాబాద్‌లో మోకాళ్ళకు ఆపరేషన్ చేయించుకోవడంతో ఆస్పరి మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ములుగుందం మాజీ సర్పంచ్ చిన్నాయప్ప, వైసిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లప్ప శనివారం పరామర్శించారు,ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే విరుపాక్షి త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా సెక్రటరీ కన్నా, మాజీ ఫీల్డు అసిస్టెంట్ రాముడు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి



**ఆలూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్ఎస్‌కె మీటింగ్ భవనం నందు ఆత్మ ఆధ్వర్యంలో రైతులు మరియు శాస్త్రవేత్తల ముఖాముఖి చర్చాగోష్టి లో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు హాజరయ్యారు. ఏడిఏ ఎం.చెంగ్రాయుడు మాట్లాడుతు రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే పద్ధతులు పాటించాలని, ప్రస్తుతం పండిస్తున్న పంటలపై వేరుశెనగ, శనగ, చిరుధాన్యాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఆత్మ ఆధ్వర్యంలో శిక్షణ జరుగుతున్నందున అందులో భాగంగా రైతులు కొత్త పద్దతులు, నూతన రకాలు, వివిధ పంటలపై సస్యరక్షణ చర్యలు శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకొని దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే మట్టి పరీక్షల అధారంగా ఏ ఎరువులు ఎంత మోతాదులో వేయాలో , ఏపంటలు వేసుకోవచ్చో తెలుసుకోవాలని తెలిపారు. పశువులలో సన్న జీవాలు, పెద్ద జీవాలలో నట్టల నివారణ గురించి కెవిఆర్ శాస్త్రవేత్త నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో వెంకటేశ్వరగౌడ్, హాలహర్వి ఏవో జిలానిబాష, హొళగుంద ఏవో ఆనంద్ లోకదళ్, ఎన్ఎఫ్ఎంటి రెవన్న, ఆత్మ ఎటిఎం మధుమోహన్, ఏఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకవర్గంలో.. బిజెపి పార్టీలో..వర్గపోరు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** వ్యక్తం చేస్తున్నారు. రెండు వర్గాల మధ్య జరుగుతున్న బిజెపి పార్టీ రాజకీయాల్లో నియోజకవర్గస్థాయిలో ఆశపడిన కొందరికి నాయకత్వ రాకపోవడంతో ఆ పార్టీలో చాలామంది క్రింది స్థాయి నాయకులు అసంతృప్తిగా బిజెపి పార్టీ రాజకీయాలు కొనసాగించారు. ఒక నియోజకవర్గంలో ఏం చేయాలన్న స్థానిక ఎమ్మెల్యేకు తెలిసే రాజకీయాలు చేయాల్సి ఉంటుంది శ్రీశైలం నియోజకవర్గం లో నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన కొందరు చోటా నాయకులు బిజెపి పార్టీ కండువలు కప్పుకొని శ్రీశైలం నియోజకవర్గం లో కొన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాలు చేయటంతో శ్రీశైలం నియోజకవర్గం లో బిజెపి పార్టీపై పలువురు గుసగుసలు కొనసాగిస్తున్నారు ప్రస్తుతం తాజా రాజకీయాల నేపథ్యంలో బిజెపి పార్టీకి చెందిన శ్రీశైలం నియోజకవర్గం స్థాయిలో ఓ మైనార్టీ మహిళ నాయకురాలు కూటమి ప్రభుత్వానికి అనుగుణంగా ఆ ఎమ్మెల్యే తో కలిసి బిజెపి జనసేన టిడిపి మూడు పార్టీలు కూటమి రాజకీయాలు చేస్తున్న విషయాన్ని కొందరు జీర్ణించుకోలేక పార్టీ క్యాడర్ను దెబ్బ తీసుకుంటున్నారు ఇప్పుడిప్పుడే బిజెపి పార్టీకి మంచి ఓటు బ్యాంకు వస్తున్న నేపథ్యంలో వర్గ విభేదాలతో ఆ ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదం ఎంతైనా ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు శ్రీశైలం నియోజకవర్గం లో అత్యధికంగా ఓటు బ్యాంకు ఉన్న మైనార్టీలకు అన్ని పార్టీల నేతలు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు శ్రీశైలం నియోజకవర్గం లో ఇదే తరహాలోనే బిజెపి పార్టీలో 15 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో ఆ మైనార్టీ నాయకురాలు దేశవ్యాప్తంగా రాజకీయాలు కొనసాగిస్తూ పార్టీలో విలువలు క్రమశిక్షణ ఓటు బ్యాంకు తో పాటు పార్టీ అధిష్టానం ఇచ్చిన నిర్ణయాలకు కట్టుబడి రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఆమె రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆమెపై బురద చల్లే వ్యవహారాన్ని నంద్యాల జిల్లాలో ఓ నాయకుడు బిజెపి పార్టీలో అసంతృప్తి రాజకీయాలను కొనసాగిస్తూ రెండు వర్గాల మధ్య విభేదాలు కొనసాగిస్తూ పార్టీ ఇచ్చిన కమిటీలను ఎప్పటికప్పుడు రద్దు చేస్తూ ఈ పార్టీకి నేనే రాజు.. నేనే మంత్రి అంటూ.. బిజెపి పార్టీలో వర్గ విభేదాలతో పార్టీ క్యాడర్ను కోల్పోతూ ఇష్టారాజమైన రాజకీయాలు కొనసాగిస్తున్న తీరుపై పలువురు బిజెపి పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ శ్రీశైలం నియోజకవర్గం లో బిజెపి పార్టీలో కీలకంగా రాజకీయాలు చేస్తున్న మైనార్టీ మహిళ నాయకురాలపై నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన కొందరు బిజెపి పార్టీ చోటా నాయకులతో ఆత్మకూరు పట్టణంలో వివిధ కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గంలో కొత్త తరహా రాజకీయాలు ప్రారంభమయ్యాయి అంటూ ఓటు బ్యాంకు ఉన్న కార్యకర్తలను నాయకులను గందరగోళంలో వేశారు. పార్టీలో అందరూ కలిసి సమన్యాయంతో బిజెపి పార్టీలో రాజకీయాలు చేస్తే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీకి శ్రీశైలం నియోజకవర్గంలో మైనార్టీల ఓటు బ్యాంక్ అత్యధికంగా పెరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# క్రిస్మస్ ఆత్మీయ విందుకు హాజరయిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధిః** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు దంపతులు స్థానిక బిషప్ బంగ్లాలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు శనివారం అత్యంత వైభవంగా జరిగింది. మంత్రి బిషప్ బంగ్లాకు చేరుకోగానే బిషప్ సంతోష్ ప్రసన్నరావు దంపతులు సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రాంతం మొదటి నుండి మతసామరస్యానికి పెట్టింది పేరని ఇక్కడ హిందూ ముస్లీం క్రైస్తవ సోదరులు పండుగ ఏదైనా కలిసి జరుపుకోవడం మన గొప్ప సాంప్రదాయం అన్నారు. బిషప్ ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో నేను పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో క్రైస్తవ సంస్థలు విద్య, వైద్యరంగాల్లో అద్భుతమైన సేవలు అందిస్తున్నాయని ఎంతో మంది నిరుపేదలకు ఈ సంస్థల ద్వారా ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో గొప్పస్థాయిలో ఉన్నారనా న్నరు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రి అదేశానుసారం క్రైస్తవసోదరుల సమస్యల పరిష్కారానికి చర్చిల మరమ్మత్తులకు, క్రిస్మస్ కానుకల పంపిణికి ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. బిషప్ సంతోష్ ప్రసన్నరావు మాట్లాడుతూ లోక రక్షకుడు యేసుక్రీస్తు భూమిపైకి శాంతిదూతగా విచ్చేశారని ఆయన చూపిన ప్రేమమార్గం నేటికి నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అందరు సోదరబావంతో మెలగాలన్నదే క్రిస్మస్ ఉద్దేశమని చెప్పారు. ఈకార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిఈవో జనార్థన్‌రెడ్డి, ఉర్దు డిఐ అస్మద్దీన్, 1వ పట్టణ సిఐ సుధాకర్‌రెడ్డి, సెక్రెటరీ ప్రభుదాస్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33వ వార్డు టీడీపి ఇంచార్జి జోషప్ జార్జి, శరత్ మరియు పలువురు క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, ప్రముఖులు ఈ ఆత్మీయ విందులో పాల్గొన్నారు.



## జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి



**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకి ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ జనవరి నెలలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో బిక్షటన చేసి అనంతరం గాంధీ విగ్రహం ముందు కాళీ ప్లేట్లతో నిరసన తెలియజేశారు. ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు లు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వైసిపి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటి భర్తీకి ప్రతి సంవత్సరం జనవరి నెలలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నోటిఫికేషన్ విడుదలకు ఆలస్యమైతే ప్రతినెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకి నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడమే కాకుండా, నిరుద్యోగ భృతి హామీని గాలికి వదిలేసారని వారు విమర్శించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రాష్ట్రంలోని యువత పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మరో నాలుగు రోజుల్లో రాబోతున్న జనవరి 1వ తేదీ అయినా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు అలాకాకుండా కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించి కేవలం ప్రవేట్ కంపెనీల ఎం ఓ ఈ లకి పరిమితమై పేపర్లలో ఉద్యోగాలు చూపించి నిరుద్యోగులను మోసం చేస్తే మాత్రం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులను కూడగట్టి కూటమి ప్రభుత్వా నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అవసరమైతే సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్ ఏఐవైఎఫ్ నగర నాయకులు నాయకులు చంటి, కృష్ణ, శ్రీకాంత్, హుస్సేన్, రాజ్ కుమార్, ప్రభాకర్, రసూల్, నరేష్, సుల్తాన్, రాజేంద్ర పాల్గొన్నారు.

## రైల్వే శాఖ సమస్యలపై వినతి పత్రం



**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** హిందూపురం రైల్వే స్టేషన్ లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ స్టాపింగ్ నిమిత్తం హిందూపురం పర్యటనకు వచ్చిన వీరన్న గారి సోమన్న కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రికి.. " బత్తిన వెంకట రాముడు ఎక్స్ జిల్లా పరిషత్ చైర్మన్ కర్నూల్. "సారథ్యంలో వివిధ రైల్వే శాఖ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వాస్తు బ్ర హ్మ " కె హెచ్ శ్రీరాములు (హిందూపురం)" "నేరడుజల్ల చంద్రశేఖర్" జిల్లా డైరెక్టర్ కేడీఎస్బీసీయు. కెఎన్ఎల్ తదితరులు పాల్గొన్నారుకర్నూల్ అనంతపురం వయా డోన్ గుత్తి మీదుగా ఒక ప్యాసింజర్ రైలు మంజూరు గురించి. తుగ్గలి మండలం రామలింగాయపల్లి రైల్వే స్టేషన్ కు పడమర వైపున ఆ గ్రామానికి సంబంధించిన రైతుల పొలాలు దాదాపుగా వెయ్యి (1000) ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అటువైపు పొలాలకు వెళ్లాలంటే సరైన బ్రిడ్జి లేక రైతులు చాలా అవస్థలు పడుతున్నారు కావున అటువైపు పొలాలకు వెళ్లడానికి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలి డోన్ గుత్తి రైల్వే లైన్ వెంబడి దాదాపుగా 40 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలలో దాదాపుగా 50వేల జనాభా ఉన్నారు. ఈ గ్రామాలకు ఎటువంటి రవాణా సౌకర్యం లేదు ఈ గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రమైన కర్నూలుకు వివిధ పనుల నిమిత్తం వెళ్లాలంటే చాలా వ్యయ ప్రయాసలు పడాల్సి ఉంది. డోన్ టు గుత్తి మధ్యన ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే అటు కర్నూల్ లో ఉన్న రాయలసీమ విశ్వవిద్యాలయం అనంతపురంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం వెళ్లాలంటే చాలా అవస్థలు పడుతున్నారు కాబట్టి ఇవన్నీ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంలో ఒక ప్యాసింజర్ రైలు మంజూరు చేయవలసిందిగా మిక్కిలి ప్రార్థ"గమనిక:" మార్కాపురం గుంతకల్లు మార్గంలో కొత్తగా మంజూరైన ప్యాసింజర్ రైలు వయా పెండేకల్ ఆర్ ఎస్ గుత్తి గుంతకల్లు మీదుగా మల్లిస్తే ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ (గుంతకల్లు విజయవాడ) మార్గంలో వివిధ రైళ్ల ప్రజల సౌకర్యార్థమై సేవలు అందిస్తున్నాయి.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినీలను అభినందించిన ఎంఈఓ సుభాన్



**పగిడ్యాల, డిశంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినీలను మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ శనివారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీలు రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికకావడం హర్షనీయమన్నారు. మండల స్థాయిలో, డివిజన్, జిల్లా స్థాయిలో నిర్వహించి త్రోబాల్ పోటీలలో ప్రతిభను నిరూపించుకుని రాష్ట్రస్థాయి పోటీలకు పాలమర్రి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షంషాద్, కె.ముచ్చుమర్రి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ నందిని, లక్ష్మాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ జోష్ణ ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే త్రోబాల్ పోటీలలో తమ ప్రతిభను చాటి ప్రథమ స్థానంలో నిలవాలనీ ఉపాధ్యాయినీలకు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ సూచించారు.

## టీడీపీ నూతన అధ్యక్షురాలిని కలిసిన నేతలు



**దేవనకొండ, డిసెంబరు 27, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా నూతన టీడీపీ అధ్యక్షురాలిగా నియమించబడిన గుడిసె కృష్ణమ్మను శనివారం దేవనకొండ మండల టీడీపీ సీనియర్ నాయకులు బండిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెంకటస్వామిగౌడ్, ఈదుల దేవరబండ సుభాన్, ఆకుల వీరేష్, భాస్కర్‌లు ఆదోనిలో గుడిసె కృష్ణమ్మ నివాసంలో కలిశారు. ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సామాజికవర్గానికి చెందిన మహిళకు టీడీపీ జిల్లా అధ్యక్ష బాధ్యతలను టీడీపీ అధిష్టానం అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. గుడిసె కృష్ణమ్మ సారథ్యంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు విన్నవించారు. టీడీపీ దేవనకొండ మండల నాయకులు రాముడు, నాగేష్‌రావు, రాజాసాహెబ్, మస్తాన్, వీరేష్, టీవీ రామంజిని, పరమేష్, చాంద్, నాగభూషణం, విష్ణువర్ధన్‌రెడ్డి, కాశీం, వీరకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న సామాజిక తనిఖీ కార్యక్రమం

**అవుకు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఈనెల 30న మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ కార్యక్రమంపై ప్రజా వేదిక ఏర్పాటు చేయనున్నట్లు ఏపీవో ప్రకాష్ శనివారం తెలిపారు. అవుకు మండలంలోని 21 గ్రామపంచాయతీ లలో 20242025 సంవత్సరముకు సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి హామీ పనులు అనుబంధిత శాఖలైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, సామాజిక భద్రతా పింఛన్లు, సర్వ శిక్ష అభియాన్ శాఖ, పశుసంవర్ధక శాఖ, గృహ నిర్మాణ శాఖలో జరిగిన పనులపై ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో తనిఖీ జరుగుతుందన్నారు.

## పింఛనుదారులకు ఈ నెల 31న పింఛన్లు పంపిణీ

**పత్తికొండ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి1,2026 న పంపిణీ చేయవలసిన పెన్షన్లను, ఈ నెల 31 తారీఖున ఉదయం 6:30 నుండి మండలంలోని పింఛనుదారులకు పంపిణీ చేస్తున్నట్లు దీనిని పింఛనుదారులు గమనించగలరని పత్తికొండ ఎంపీడీఓ కవిత విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 31 వ తారీఖున మండలంలో 100 పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పింఛనుదారులకు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తమ సిబ్బంది పెన్షన్ పంపిణీ సమయంలో అవినీతికి పాల్పడితే తమ దృష్టికి తీసుకొస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఏ కారణం చేతనైనా డిసెంబర్ 31వ తేదీన పెన్షన్ తీసుకొని లబ్ధిదారులకు జనవరి 2, 2026 న పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## పోలీసులకు ఫిర్యాదు చేసిన సింగల్ విండో అధ్యక్షులు



**పెద్దకడబూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నతుంబలం గ్రామంలో తాను పనిచేస్తున్న సొసైటీ కార్యాలయం దగ్గర తన భార్య పని చేస్తున్న అంగన్వాడి సెంటర్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు మంత్రించిన తాయత్తులు కట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తన ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్సై నిరంజన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనని తన భార్యను టార్గెట్ చేసుకొని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తాము పని చేస్తున్న చోటా ఇలాంటి పనులు చేయడం సిగ్గు చేటు అన్నారు ఏదైనా ఉంటే తమ కుటుంబంతో డైరెక్ట్ గా ఎదుర్కోవాలని ఇలా ఎవ్వరు లేని సమయంలో మంత్రాలు తాయత్తులో కట్టిపోవడం దారుణం అన్నారు తమ ఎదుగుదలను చూసి గ్రామంలో కొంతమంది అసూయ పడుతున్నారని ఇది వారి పని అయి ఉంటుందని పోలీసులతో తమ గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగకుండా చూడాలని కోరారు.

## గోనెగండ్లలో 30 పడలక ఆసుపత్రి ఏర్పాటు చేయాలి



**గోనెగండ్ల, డిసెంబరు 27, ప్రభాతవార్త :** గోనెగండ్లలో 30 పడలక ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖాసీంవలి, ఉస్మాన్ కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో భాస్కర్‌ను కలిశారు. ఆయనకు వినతి పత్రం అందజేశారు. గోనెగండ్ల ఆసుప త్రి సమస్యలను ఆయనకు వివరించారు. వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా గోనెగండ్లలో 30 పడలక ఆసుపత్రి ఉండేది. దీంతో గోనెగండ్ల మండలంలోని గ్రామాల ప్రజలే గాక దేవనకొండ, కోడుమూరు, గూడూరు, బెలగల్ మండలాలకు చెందిన రోగులు గోనెగండ్లకు వచ్చి వైద్యం చేయించుకునేవారు. అయితే 2019లో ఆసుపత్రిని 6పడలక ఆసుపత్రిగా మార్చి ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా లేకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ ఆపరేషన్ కూడా లేకుండా పోయిందని వారు అన్నారు. చిన్న వైద్యం కూడా కర్నూలు, ఎమ్మిగనూరు వెళ్లాల్సి వస్తుంది. కావున అధికారులు స్పందించి గోనెగండ్లను గతంలో మాదిరిగా 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. గోనెగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యయాలతో విజయ శిఖరాలకు చేరాలి



**బనగానపల్లె, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రేరణ కర్త జ్యోతిర్మయి సూచించారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బనగానపల్లె యందు యువజన సర్వీసుల శాఖ సెట్కూరు, కర్నూలుఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ కౌన్సిలింగ్ అనే అంశాల పై అవగాహనా సదస్సును నిర్వహించారు. మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి సి.జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల కలిగి ఉండాలని, మన దృఢమైన వైఖరి మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తోడ్పడతాయని, విద్యార్థి దశలోనే చదువుతో పాటు వార్తా పత్రికలూ, ఎంప్లాయిమెంట్ న్యూస్ మొదలగునవి చదవడం అలవాటు చేసుకోవాలని, నైతిక విలువలు పాటిస్తూ, పట్టుదలతో. చేసిన కృషి మిమ్మల్ని విజయ శిఖరాలను చేర్చుతుందని తెలిపారు. విద్యార్థులకు పరీక్షల కోసం సిద్ధం కావాల్సిన మెళకువలు విపులంగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఎదుగుదలకు విద్య ఎంతో అవసరం అని తద్వారా జన్మనిచ్చిన తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని నేడు నేర్చుకున్న అన్ని విషయాల ద్వారా విద్యార్థులు అందరూ కూడా తమ ప్రతిభ ను పదునుపెట్టుకొని 10వ తరగతి పరీక్షలలో 100 ఉత్తీర్ణత సాధించాలి అని కోరారు. సెట్కూరు సిబ్బంది శ్రీనివాస సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి



**హాలహర్వి, డిసెంబరు 27, ప్రభాతవార్త;** గ్రామాల్లో నిర్వహించే భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని బాపురం గ్రామంలో భూ రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రీ సర్వే చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే వల్ల రైతులు భూమి హద్దులు, గుర్తించి రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ నాగేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, మండల సర్వేయర్ మంజుల భార్గవి, వీఆర్వోలు సతీష్, వీరేష్, రైతులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ విజయాన్ని అందిస్తుంది..



**బనగానపల్లె, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** క్రమశిక్షణ విజయాన్ని అందిస్తుందని కర్నూలు విభాగనికి చెందిన ఎన్సిసి కెప్టెన్ భూమాన్య అరుణ్ పేర్కొన్నారు శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల బనగానపల్లె ను వన్ ఆంధ్ర మెడికల్ కంపెనీ ఎన్సిసి కర్నూల్ విభాగానికి చెందిన కెప్టెన్ భూమన్య అరుణ్ ఆకస్మికంగా సందర్శించారు. క్యాడేట్స్ ను ఉద్దేశించి మంచి క్రమశిక్షణతో మంచి ప్రవర్తనతో ఒక పని ప్రారంభించినప్పుడు పట్టు వదలకుండా సాధించాల్సినటువంటి దృఢ సంకల్పము అలవర్చుకోవాలని అప్పుడే విజయం సాధించవచ్చు అని ఇది ఎన్సిసి క్యాడేట్స్ అదృష్టంగా భావించి ఉత్తమ పౌరులుగా తయారు కావాలని బోధించారు. ఇక్కడి ఎన్సిసి ఆఫీసును సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసులు ఎన్సిసి ఆఫీసర్ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కురువ వీరేష్ కుటుంబానికి అండగా ఉంటాం



**మంత్రాలయం, డిసెంబరు 27, ప్రభాతవార్త;** మండలంలోని దిబ్బనదొడ్డి వైసీపీ నాయకుడు కురువ వీరేష్ కుటుంబానికి అండగా ఉంటామని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అన్నారు. శనివారం అనారోగ్యంతో మృతిచెందిన వీరేష్ కుటుంబాన్ని ప్రదీప్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వైసీపీ మండల ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పతకం సాధించిన మంత్రాలయం విద్యార్థిని



**మంత్రాలయం, డిసెంబరు 27, ప్రభాతవార్త;** మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.రాధమ్మ అనే విద్యార్థిని సెపక్‌తక్రా విభాగంలో జాతీయ స్థాయిలో క్యాంస పతకం సాధించిందని హెచ్ఎం విటోభరావు తెలిపారు. శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థినిని వారు అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాజస్థాన్‌లోని జోద్‌పూర్‌లో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాఇ అండర్-19 సెపక్‌తక్రా పోటీల్లో విద్యార్థిని రాధమ్మ ప్రతిభ చాటిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొని పంజాబ్, మహారాష్ట్ర, నాగాలాండ్, కేరళ, మణిపూర్ జట్లపై గెలిచి కాంస్య పతకం సాధించిందన్నారు. విద్యార్థిని జాతీయస్థాయిలో మూడో స్థాం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థిని అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వీరేష్‌రావు, ఉమామహేశ్వరి, అనురాధ, శివశంకర్, రామచంద్ర, రవీంద్ర, నరసింహా రాజు పాల్గొన్నారు.

## సకాలంలో పింఛన్లు పంపిణీ చేయాలి




**హాలహర్వి, డిసెంబరు 27, ప్రభాతవార్త;** పింఛన్ల పంపిణీ సకాలంలో చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు జనవరి 1న ఉదయం 7 గంటలకే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని ఆదేశించారు. మొదటి రోజు పింఛన్లు పంపిణీ 90 శాతం వరకు పూర్తి చేయాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ, ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దుర్వాసన భరించలేం..



**హాలహర్వి, డిసెంబరు 27, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది. భాగంగా అధికారులు ప్రతినెలా మూడో శనివారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.... మండలంలోని గూళ్యం గ్రామంలో డ్రైనేజీ కాలువలో వ్యర్థాలు, చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇళ్ల మధ్యలో డ్రైనేజీ కాలువ ఉండడంతో మురికినీరు నిల్వ ఉండడంతో డ్రైనేజీ కాలువలు దుర్వాసన వస్తున్నాయని, ఈ వాసన భరించలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువలో పూడిక వ్యర్థాలను తొలగించాలని పలు మార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ కాలువలు దుర్వాసన వల్ల ఇళ్లు వదిలి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై వ్యర్థాలు ఉండడంతో విపరీతంగా దోమలు వ్యాప్తి చెందాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచి దుర్వాసన నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**దేవనకొండ, డిసెంబరు 27, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో శనివారంతో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా ముగిశాయి. ముందుగా బహుమతుల ప్రదాతలకు స్వాగతం పలుకుతూ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతి ఎమ్మిగనూరు లెవెన్ టీంకు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యులు నరహరి నారాయణరెడ్డి రూ.50,016, రెండో బహుమతి తెర్నెకల్ లిటిల్ స్టార్ టీంకు మాజీ సర్పంచ్ బాటమీద రాజన్న రూ.30,016 అందించారు. అలాగే మూడో బహుమతి ఎమ్మిగనూరు ఎస్ఎన్ఎస్ టీంకు మాజీ ఉప సర్పంచ్ గిరిపోగు సత్యరాజు రూ.15,016 అందించారు. క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా దేవనకొండ సీఐ వేణుగోపాల్ పాల్గొని బహుమతుల దాతలను సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రికెట్ పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. క్రీడలు మానిసికోల్లాసాన్ని స్తాయన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. గ్రౌండ్ దాత జె.క్రాంతికుమార్, క్రికెట్ కిట్ స్పాన్సర్ బోయ కృష్ణలకు మెమోంటోస్ స్పాన్సర్ సూర్య స్పోర్ట్స వేర్ పత్తికొండ, పెద్దలు, బాపులదొడ్డి నాగభూషణం, వేణుగోపాల్, శివారెడ్డి, వి.టి.చెన్నప్ప, సందప్ప, రాముడు, బోయ మనోహర్, బెల్లందొడ్డి రాజు, బోయ హనుమంతు, పుల్లాపురం కిష్టన్న, ఆర్టీసీ హనుమంతు, జి.సుందరం, మలిగేలి సుధాకర్, నరసింహులు, క్రికెట్ కోచ్ ప్రసాద్, ఆర్ఈఆర్ స్కూల్ మేనేజ్‌మెంట్ నాగరాజు, గిరిపోగు విజయ్‌నాథం, గిరిపోగు చిట్టిబాటు, ఎన్.విద్యాసాగర్, జి.రవి, నరసింహులు, సంజీవ్, క్రికెట్ ఆర్గనైజేషన్ సభ్యులు వెంకీ, శ్రీనాథ్, ముని, రాజేష్, అనుకర్, శరత్, చిన్న, సంజయ్ పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చాలన్న ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలి



**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధిః** గిరిజన జాబితాలోకి బీసీ-ఏలో ఉంటూ సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా విద్యా, ఉద్యోగపరంగా ఎంతో అబివృద్ధి చెందిన బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాన్న ప్రభుత్వ ఆలోచనలను ఉప సంహారించుకునేంత వరకు ఉద్యమం అగే ప్రసక్తిలేదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్ అన్నారు. శనివారం నంద్యాల జీపీఎస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. 28న ఆదివారం గుంటూరు పట్టణంలో ఏసీ కళాశాల ఎదురుగా అంబేద్కర్ భవనం నందు రాష్ట్రంలో గిరిజన ముఖ్యనేతల సమావేశం నిర్వహిస్తున్నామని భవిష్యత్తు కార్యచరణ కొరకై గిరిజన ప్రజాచైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ సమరంలో అన్నదమ్ముల్లా ఉన్న కులాల మధ్య చిచ్చుపెట్టి రిజర్వేషన్ అనే ఆయుదంతో ఎక్కుపెట్టి భవిష్యత్తు రాజకీయ అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు చేస్తు మోసపూరితమైన విధానంతో తప్పుడు సలహాలు, తప్పుడు మాటలతో గిరిజన తెగల రిజర్వేషన్స్‌లోనికి సామాజికి కులాలను తీసుకువచ్చే ప్రయత్నాలు ప్రారంభించి నీతిమాలిన రాజకీయాలకు పూనుకుందన్నారు. గిరిజనుల సాంప్రదాయ హక్కులను మనోభావాలను కాపాడుతామని చిలకపలుకులు పలికిన పాలకులు నేటి రాజకీయ పరిణామాలు చూస్తే స్వార్థ రాజకీయాలతో అన్నదమ్ముల్లా ఉన్న గిరిజనులకు, బోయలకు మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. గిరిజనులారా మేల్కోనండి, మనకు జరిగే అన్యాయాన్ని ఎదుర్కోండి, భావితరాల గిరిజనుల భవిష్యత్తును కాపాడాలన్నారు.

# పద్మావతి నగరు ఖాళీ స్థలంలో.. రచ్చ..రచ్చ..!

: మేము ఎవరి స్థలము కబ్జా చేయలేదు అంటున్న మంత్రి తమ్ముడు
: ఇంతకి పద్మావతి నగరులో.. ఏమి జరుగుతోంది



**నంద్యాల డిశంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పద్మావతి నగరులోమూలసాగ్రరంలో ఉన్న ఖాళీ స్థలము వివాదము చిలికి చిలికి గాలి వానయితోంది. శనివారము అక్కడి కొలతలు వేయడానికి సర్వే అదికారులు వెళ్లగా కొందరు అడ్డుకోవడముతో రచ్చరంబోలాగా మారింది. మంత్రి కుటుంబీలకు స్థలాన్ని కబ్జా చేశారని బాదితులు అంటుండగా మంత్రి సోదరులు మాత్రము అ స్థలము మాదని మేముయ ఎవరి స్థలము కబ్జా చేయలేదని అంటున్నారు. ఇంతకి అక్కడ ఏమి జరుగుతోంది. నంద్యాల పద్మవతి నగరులో ఉన్న మూలసాగరములో 12,14 సెంట్లు స్థలము ఉంది. దానికి సంబందించిన దానికి 706ఎబై9 ఉన్నాయి వారికి సంబందించి 7000బైఎ ఉంది. కాని అంతా మాదే అంటు కబ్జా చేశారని బాదితులు వెంకటన్న నూరుభాష, భవనవాసివాసులు విలేకర్ల ముందు వాపోయారు. గతంలో ఈ విషయంలో పలుమార్లు వివాదము జరిగిందని చెప్పారు. హైకోర్టు, సుప్రింకోర్టు తీర్పు ఇవ్వడము జిరిగిందని అందుకే కొలతలు వేస్తున్నారని చెప్పారు. కాని మంత్రి సోదరులు మాట్లాడుతూ పద్మావతి నరుగలో మేము ఎవరి అస్తులు కబ్జా చేయలేదని మంత్రి సోదరులు కుదూస్ విలేకర్లకు చెప్పారు. 1968లో మాకుంటుంబానికి చెందిన అశాబి డాక్యుమెంట్స్ పరిశీలించడము 1953లో హద్దులు చేడండి భవనాసి వాసు ఉత్తరాన పొలం కొన్నారు. దక్షిణాన హద్దులో మా కుటుంబానికి చెందినజబ్బారు మియా పొలం ఉందని పొందుపరిచిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ స్థలము కొనే సమయంలో వాసుకు పోన్ చేసి ఈ స్థలము మా కుటుంబసభ్యుల మద్య వివాదము ఉందని చెప్పానని అన్నారు. నేను పోన్ చేసి చెప్పానో లేదో చెప్పమనండి సుప్రికోర్టు టైటిల్ డిసైడ్ చేయలేదన్నారు. 8 డాక్యుమెట్స్ హద్దులు చూడాలన్నారు. అశాబి కూతురు సారంబి స్థలాన్ని మార్ట్ గేజ్ చేసేటప్పుడు రిజిస్టరు కార్యాలయంలో 11గంటలకు రిజిష్టరు చేసుకున్నపుడు హద్దులు ఒకలాగా మద్యహ్నాము 2గంటలకు హద్దులు మార్చాని వాసులపై అరోపనలు చేశారు. సర్వేనెంబర్లు సైతము కొట్టేసి రాయించారని అన్ని అదారాలు మా వద్ద ఉన్నాయని చెప్పారు. ఇలా ఒకరిపై మరొకలు అరోపనలు చేసుకుంటుండగా ఇంతకి పద్మావతి నగరులో ఏమి జరుగుతోంది, ఒక రాష్ట్ర మంత్రి కుటుంబముపై అరోపనలు చేస్తుండముతో అది కాస్త రచ్చ రంబోల అవుతుంది.

# కొట్నాల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 30 న ముక్కోటి ఏకాదశి వేడుకలు

: నమూనా ఆలయం ఏర్పాటుకు రంగం సిద్ధం
: ఏర్పాట్లపై స్థానికులతో చర్చించిన ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన రెడి





**బనగానపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణంలోలోని కొండపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మురం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖా మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం ఉదయం కొట్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి బాలాలయాన్ని దర్శించుకుని స్వామివారికి పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో వైకుంఠ ఏకాదశి వేడుకలపై చర్చించారు. ఆలయ నిర్మాణం చురుకుగా సాగుతోందని వచ్చే యేడాది ఏప్రిల్ నాటికి ఆలయ నిర్మాణం పూర్తిచేసి స్వామివారి విగ్రహ ప్రతిష్ట చేయడం జరుగుతుందన్నారు. అయితే ఆలయం నిర్మాణంలో ఉన్నందున ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా గత ఏడాదిలాగే ఆలయ నమూనా సెట్టింగ్ వేసి అత్యంత వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించాలని సూచనలు చేశారు.

## వక్ఫ్ ఆస్తుల అభివృద్ధికి రూ.15 కోట్ల సిఎస్ఆర్ విరాళం




**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 27: ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ వహీద్ హుస్సేన్ తెలిపారు. కర్నూలులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలోని వక్ఫ్ భూమిలో అంతర్జాతీయ స్థాయి పాఠశాల నిర్మాణానికి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తన సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.15 కోట్ల విరాళం ప్రకటించారని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలకమని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే వక్ఫ్ బోర్డు ఆదాయం 46 శాతం పెరిగిందని, వక్ఫ్ ఆస్తులు భగవంతుడి ఆస్తులని వాటి సంరక్షణలో అందరూ బాధ్యతగా ఉండాలని ఆయనకోరారు.

## గుర్తు తెలియని వాహణము డీ వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల, డిశంబరు 27,ప్రభాతవార్త :** రేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలోని రేవనూరు గ్రామంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనము డీ కొట్టడముతోపెద్దిరాజు(42) అనే వ్యక్తి మృతి చెందాడని సిఐ హనుమంతునాయక్ చెప్పారు. అయన తెలిపాన వివరాలమేరకు రేవనూరు గ్రామానిక చెందిన పెద్దిరాజు నాగలక్ష్మిలు దంపతులు అయితే క్రిస్తమస్ పండుగ నిమిత్తము బార్య నాగలక్ష్మి పుట్టినింటికి వెల్లింది. దీనితో తాను పెల్లాలని శనివారము అర్ధరాత్రి ఇంటి నుండి బయటకు వచ్చి రోడ్డు మీద నిలిచుండగా గుర్తు తెలియని వాయనము డీ కొట్టడముతో పెద్దిరాజు మృత దేహము నుజ్జు నుజ్జు అయింది. బార్యపిర్యాదు మేరకు కేసు నమోదు చేయడము జరిగిందని చెప్పారు.

## దాడి జరిగిన ఘటనలో ముద్దాయిలు అరెస్ట్



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 27 ,ప్రబాతవార్త :** కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 6 వ తారీఖున వీకర్ సెక్షన్ కాలనీలో రామాంజనేయులు కేశమ్మ అనే వారీపైన దాడి చేసిన సల్కా పురం రాజు, వేణు కుమార్, మహివర్ధన్ లను ఈ రోజు ఉదయం అరెస్ట్ చేసి రిమాండ్ పంపడమైనదనీ యస్.ఐ. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో రామాంజనేయులు కు కేషమ్మకు మరియు కేశమ్మ కుమారుడికి తలకు చేతులకు బలమైన గాయాలు తగినవి. ఈ దాడికి కారణం పిర్యాది ముద్దాయి సల్కాపురం రాజు యొక్క తమ్ముడు మహివర్ధన్ ను పని విషయంలో మందలించినందుకు ముద్దాయిలు ఈ దాడికి పాల్పడ్డారు. ఇందులో మరొక ఇద్దరుని అరెస్టు చేయవలసి ఉన్నది అని తెలిపారు.

## ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు పోరాటానికి మద్దతు

– ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆలూరు,డిసెంబరు 27,ప్రభాతవార్త:** ఆదోని జిల్లా ప్రకటించేంత వరకు జేఏసి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆంధోళన కార్యక్రమాలకు , దీక్షలకు వైసిపి అండగా ఉంటుందని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 16వ రోజుకు చేరుకుంది. దీక్షలో స్వామి వివేకానంద పూర్వపు విద్యార్థుల సంఘం ప్రతినిధులు రిటైర్డ్ డిఎస్పీలు రంగముని, శ్రీరాములు, రిటైర్డ్ ఆర్టీసీ డి.ఎం.వెంకటరమణ, రిటైర్డ్ ఉద్యోగులు ఈరన్న, నరసింహులు, మాలిక్ సాబ్,రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్, సుందర్‌రాజ్, తిమ్మపప, బ్రహ్మమహ బలేశ్వరస్వామి కూర్చోన్నారు. వీరికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు సీతారామిరెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి,,సంఘీబావం ప్రకటించారు. వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో వేదవతి ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఆదోని జిల్లా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు,. ఆదోనిలో మెడికల్ కళాశాల కూడా అందుబాటులోక వస్తాయని ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో జేసి నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, రామ్‌భీంనాయుడు, ఎల్లప్ప, బంగారు రామకృష్ణ, పూల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు,



# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

– వంద రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలి : డీఈఓ పి.జనార్ధన్‌రెడ్డి



**గడివేముల, డిసెంబరు 27, ప్రభాతవార్త;** జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు పరిచి వంద శాతం ఉత్తీర్నత సాధించి నంద్యాల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేయాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) పి.జనార్ధన్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. గడివేముల మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరక్షలు మార్చిలో జరుగుతాయని, వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయుల సూచనలు, సలహాలను పాటించి ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.చంద్రావతి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.వి.రమణారెడ్డి, డీఈఓ సి.సి.బి.రామకృష్ణ, తెలుగు పండిట్ నగిరి శ్రీనివాసులు, బి.రాంపుల్లారెడ్డి, వినయ్‌కుమార్, మల్లికార్జునయ్య, ఎం.ప్రతాపరెడ్డి, కళ్యాణ్, బాలస్వామి, చిన్నయ్య, ప్రసన్నలక్ష్మి, ఆదిశేషమ్మ, భూషమ్మ, సుభాషిణి, లలిత, శ్రీలత, అనిల్, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ దళిత జాతి ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం

: జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా అవకాశం కల్పించడం పై హర్షం



**ఆత్మకూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీశైలం నియోజకవర్గం టిడిపి పార్టీలో దళితుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేసి పార్టీ బలోపేతానికి ముందుంటానని ఆత్మకూరు పురపాలక సంఘం టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వై. తిమోతి అన్నారు శనివారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నివాసంలో జిల్లా టిడిపి పార్టీ కమిటీలో అవకాశం కల్పించడంపై కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పూల పుష్పాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి వై. తిమోతి మాట్లాడుతూ టిడిపి పార్టీలో జిల్లా రాజకీయాలలో కమిటీలో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి రుణపడి ఉంటామని గుర్తు చేశారు పార్టీలో దళితుల అభివృద్ధి సంక్షేమం అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు నాపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యు సమస్యలకు రెవెన్యు క్లినిక్స్ ద్వారా పరిస్కారం



**నంద్యాల, డిశంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిద రెవెన్యు సమస్యలకు పరిష్కారము చేపేందుకు రెవెన్యు క్లినిక్స్‌ను సమర్ధవంతముగా నిర్వహించాలని కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులను అదేశించారు. శనివరాము కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫురెన్సు ద్వారా నిర్వహించిన సమావేశములో రెవెన్యు క్లినిక్స్ నిర్వహణ జనవరి 2నుండి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి రీసర్వేపేజ్=4 అమలుపై జిల్లా కలెక్టరు రెవున్యు అదికారులకు స్పష్టమైన దిశనిర్దేశాలు చేశారు. ఈ వీడియో కాన్ఫురెన్సు లో జేసి కార్తిక్, రెవెన్యు అదికారి రాంనాయక్ నంద్యాల, అత్మకూరు, డివిజన్‌ల అర్డిఓలు తహాశీలుదారు తదితరులు పాల్గొన్నారు. ఈసందరక్షమగూ కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యు సంబందిత సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న తేదిన కలెక్టరేట్ అవరణములో పెద్దఎత్తున రెవెన్యు క్లినిక్స్ ఏర్పాటు చేయనున్న నేపద్యములో అదికారులు పూర్తి స్థాయాలో సమాయత్తం కావాలని అదేవించారు. వివిద సమస్యలతో క్లినిక్స్ వచ్చే అర్జిదారులు ఏ కౌంటరును సంప్రదించాలి, ఏ రకమైన దరఖాస్తులు సమర్పించాలి అనే అంశాలపై ముందుగానే వారికి స్పష్టమైన అవగాహణ కల్పించాలని సూచించారు. అదేవిదముగా రెవెన్యు క్లినిక్స్‌కు హాజరయ్యే అదికారులు సంబందిత అన్ని రికాడ్డులు దస్త్రాలతో సిద్దంగా ఉండాలని అర్జిదారులకు తక్షణమే సరైన మార్గనిర్దేశం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టరు తెలిపారు. ప్రభుత్వ అదేవాల మేరకు పట్టాదారు పాస్ పుస్తకాలను జనవరి 2నుండి పంపిణీ చేయాలని ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులను కూడా బాగస్వాములను చేయాలని చెప్పారు.అలాగే రీసర్వే ఫేజ్=4 ప్రక్రియను సక్రమంగా సమయపానలతో నిర్వహించేలా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి రెవెన్యు అదికారులను అదేశించారు.

## జగన్మోహాన్‌రెడ్డి ఇంకా తానే సి.ఎం. అనే భ్రమలో ఉన్నారు : ఎం.పి బైరెడ్డి శబరి



**నందికొట్కూరు,డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంకా తానే సి.ఎం. అనే భ్రమలో ఉంటూ ప్రజలను రెచ్చ గొట్టడం, అభివృద్దిని అడ్డుకోవం లాంటి పనులకు వై.యస్.జగన్మోహాన్‌రెడ్డి పాల్పడుత్నూడని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఆర్టీసీ బస్టాండు, సి.ఎస్.ఐ.పాలెం, బైరెడ్డినగర్, ప్రభుత్వ వైద్యశాల, సంతగేటు స్కూల్ ప్రాంతాల్లో రూ.35 లక్షలు ఎం.పి. నిదులతో ఏర్పాటు చేసిన నూతన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్లను ఎం.పి. ప్రారంభించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతు వై.యస్.జగన్మోహాన్‌రెడ్డి పిపిపి విధానంతో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీలను చెడు ఉద్దేశ్యంతో వ్యతిరేకిస్తూ, అధికారంలో వస్తే అన్ని రద్దు చేస్తామని, కేసులు పెడతామని బెదించడం చూస్తే అయన మానసిక స్థితి ఏవిధంగా ఉందో అర్థం అవుతుందని, వైసిపి హాయంలో మాపై ఎన్నికేసులు పెట్టారో మీకు తెలియదా మీ బెదిరింపుకలు ఎవరు భయపడరని ఆమె అన్నారు. పిపిపి విధానంతో కళాశాలలు ఏడాదిలోపు పూర్తి అవుతాయని దీంతో పేద ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఓ విజనరీ కలిగిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉన్నారని ఆయన పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ది చెందుతందని, ఆనాడు హైదరాబాద్ అభివృద్ది చేశాడని నేడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ది వైపు పయనిస్తున్నదని, వైసిపి నాయకుల మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని, వారిని ప్రజలు తిరస్కరించిన ఇంకా తెలియరాలేదని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో మేము పని చేస్తున్నందుకు గర్వపడుతున్నామని, నిరంతరం అభివృద్దే మా లక్ష్యమని ఎం.పి. తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు లాలుప్రసాద్, చాంద్‌బాష, చెరుకు సురేష్, షేక్ అబ్దుల్ రవూఫ్, చింతా లక్ష్మిదేవి, కోఆప్సన్ మెంబరు అబ్దుల్ గఫార్, టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, పల్లె రఘురామిరెడ్డి, చిమ్మె బిచ్చన్న, శ్రీనువాసులు, మాజీ జడ్పీటిసి నాగేశ్వరరావు, మున్సిపల్ డిఈఈ నాషీర్, ఏఈ దినేష్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మహిళల పై జరిగే నేరాల పై.. అవగాహన..!

: మహిళల భద్రతకుకు పటిష్ట చర్యలు .




**కర్నూలు డిసెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై, మహిళల పై జరిగే నేరాలు, సైబర్ నేరాల గురించి పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు మరియు శక్తి టీం బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శక్తి టీం బృందాలు మహిళలకు, బాలికలకు పాఠశాల, కళాశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్, సైబర్ నేరాలు , గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి టీం బృందాలు జన సంచారం ఉన్న ప్రాంతాలతో పాటు, పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ 112, డయల్ 100,1098, 1930, శక్తి యాప్ , మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. ఎక్కడైనా గంజాయి , డ్రగ్స్, మాదక ద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాల పై మరియు చట్టాల పై అవగాహన కల్పించారు. 2025 జనవరి నుండి డిసెంబర్ 27 వ తేదీ వరకు శక్తి యాప్ ను జిల్లాలో 21,033 మంది డౌన్లోడ్ చేసుకున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి,



**పత్తికొండ రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :** పత్తికొండ మండల పరిధిలోని హోసూర్ గ్రామంలో మెకానిక్ గా పనిచేస్తున్న మస్తాన్ కుమార్తె ఇన్సా బేగం అనే బాలిక సమీపంలోని అంగడికి వెళ్లే సమయంలో వీధి కుక్క దాడి చేసి కరిచిన సంఘటన హోసూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఆ సమయంలో వెంటనే అక్కడున్న స్థానిక ప్రజలు వచ్చి కుక్కను తరిమి పాపను చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చేరుకొని చికిత్స చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలిక తండ్రి మస్తాన్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో అధిక సంఖ్యలో కుక్కలు గుంపులుగా ఉండటం వల్ల ప్రజలు వెళ్లి వచ్చే దారిలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని కుక్కల బెడద నుండి కాపాడాలని కోరారు

## రెండవ జలాశయాల గణన పూర్తి చేయాలి - తహాశీల్దార్



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 27, ప్రభాతవార్త** జూపాడుబంగ్లా మండలంలో 7 వ చిన్న తరహా వనరులు,2 వ జలాశయాల గణనను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని తహాశీల్దార్ చంద్రశేఖర నాయక్ గ్రామ రెవెన్యూ సహాయకులను ఆదేశించారు. శనివారం ఏఎస్ఓ హనుమంతు మండలంలోని 80 బన్నూరు, తరిగోపుల, గ్రామాల్లోని చిన్న తరహా గణన, రెండ వ జలాశలాల గణనను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలాశయాల గణనను పగ్బందిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, విఆర్ఎలు పాల్గొన్నారు.

## రేవనూరు యస్ఐగా ధనుంజయ్



**కోవెలకుంట్ల, డిశంబరు 27,ప్రభాతవార్త :** రేవనూరు సబ్ ఇన్స్పెక్టరుగా ధనుంజయ్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేయడము శనివారము సాయంత్రము బాద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తు భూపాలుడు నందివర్గం స్టేషన్‌కు బదలీ కావడడముతో అయనస్థానము ధనుంజయ్‌ని నియమించడముతో ఈయన బాద్యతలు చేపట్టారు.

## అర్బన్ బిఎల్‌వోలతో సర్ (స్పెషల్ ఇన్‌సెంటివ్ రివైసన్)పై అవగాహన



**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల అర్బన్ బిఎల్‌వోలతో సర్‌పై మున్సిపల్ అఫీసు నందు అవగాహన మరియు రివ్యూ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్, ఎన్నికల డిప్యూటి తహాశీల్దార్‌ల ఆధ్వర యంలో ఏర్పాటు చేశారు. నంద్యాల పట్టణ బిఎల్‌వోలందరు సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వధ్యేయం

– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, డిసెంబరు 27, ప్రభాతవార్తః** గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం పాములపాడు మండలంలోని మద్దూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నూతనంగా నిర్మించిన గోకులం షెడ్‌లను ఎమ్మెల్యే జయసూర్య ప్రారంభించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మద్దూరు గ్రామంలో వెంకటేశ్వర్లు, నసిరుల్లా, అబ్దుల్ గఫార్, షేక్ చాంద్‌బాషా, అబ్దుల్ వహీద్ ఐదు మంది రైతులు నూతన గోకులషెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పాడిపరిశ్రమకు ప్రోత్సహం అందిస్తుందన్నారు. రైతుల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పంచాయితీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలపై తక్షణమే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు మంజూరు అయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాద్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, టీడీపీ మండల నాయకులు జి రామలింగేశ్వర్‌రెడ్డి, సొసైటి చైర్మన్లు గోవిందు, లక్ష్మీకాంతరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయిని కృష్ణయ్య, నాయిని మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.